రిపోర్టర్స్ కావలెను

అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.

హైదరాబాద్, ఆదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమరంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం

బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



TELTEL/2021/81079

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం ఎడిటర్ : అనిల్ కుమార్

CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

అక్షర విజేత

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటు ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231






# వరుసగా 11వ సారి ఎర్రకోట నుంచి జెండా ఎగురవేసిన ప్రధానిగా మోదీ

న్యూ ఢిల్లీ ఆగస్టు 15 : దేశ వ్యాప్తంగా 78వ స్వాతంత్ర వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీలోని రాజ్ ఘాట్ కు చేరుకొని జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. అక్కడి నుంచి ఎర్రకోటకు బయలు దేరారు. జాతీయ జెండాను ప్రధాని ఆవిష్కరించి.. సెల్యూట్ చేశారు. వరుసగా 11వ సారి ప్రధానిగా మోదీ ఎర్రకోట నుంచి జెండా ఎగురవేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పది సార్లు జాతీయ జెండా ఎగుర వేయగా మోడీ 11 సార్లు జెండా ఎగుర వేసి రికార్డు సృష్టించారు. ఎర్రకోటకు ప్రముఖులు తరలివస్తున్నారు. భారత దేశ ప్రజలకు అమెరికా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపింది, ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఇలాగానే కొనసాగాలని విదేశాంగ శా మంత్రి ఆంటోని బ్లింకెన్ తెలిపారు. భారత ప్రజలు సంపన్న, వైవిధ్యమైన చరిత్రను గుర్తు చేసుకోవడంతో పాటు ఆగస్టు 15న తాము కూడా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామని వివరించారు.

# మూడో విడత రైతు రుణమాఫీ నిధులను విడుదల చేసిన సిఎం రేవంత్

ఖమ్మం ఆగష్టు 15: మూడో విడత రైతు రుణమాఫీ నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. గురువారం ఖమ్మం జిల్లా వైరాలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో సిఎం రేవంత్ మూడో విడత నిధులను విడుదల చేశారు. దీంతో 2 లక్షల రూపాయల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ కానుంది. రేపు రైతుల ఖాతాలో నిధులు జమ కానున్నాయి. మూడో విడతలో మొత్తం 14.4 లక్షల మంది రైతులకు లాభం చేకూరనుంది. ఆగస్టు 15వ తేదీ నాటి వరకు రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చామని.. మాట ప్రకారం రుణమాఫీ చేశామని సిఎం రేవంత్ అన్నారు. రూ.31వేల కోట్లతో జూలై 18 నుంచి నేటి వరకు రైతు రుణాలను మాఫీ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి చూపించామని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు రాజీనామా చేయాలని.. లేకపోతే, ముక్కు నేలకు రాసి, తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని సిఎం అన్నారు.



# జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలి పదవికి ఖుష్బు రాజీనామా



హైదరాబాద్ : ప్రముఖ నటి, బీజేపీ ముఖ్యనేత ఖుష్బు సుందర్ జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలి పదవికి రాజీనామా చేసింది. ఈ మేరకు ఆమె ట్విట్టర్ ద్వారా తన నిర్ణయాన్ని వెల్లడించారు. జూన్ 28 నుంచి అమలులోకి వచ్చే ఆమె రాజీనామాను ఆమోదించినట్లు మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వచ్చేందుకే ఆమె రాజీనామా చేసినట్లు వెల్లడించింది. ఖుష్బు సడెన్ గా తీసుకున్న ఈ నిర్ణయం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. రాజకీయాల్లో 14 ఏళ్లుగా అంకిత భావంతో పనిచేస్తున్నానని,. ఇన్ని సంవత్సరాల తర్వాత నా మనసు మార్పును సూచిస్తోందని ఖుష్బు తన ట్వీట్‌లో పేర్కొంది. బీజేపీకి పూర్తిగా సేవ చేయాలనే ఉద్దేశంతోనే జాతీయ మహిళా కమిషన్ కు రాజీనామా చేశానని తెలిపింది. ఇక ఇన్ని రోజులు మహిళా కమిషన్ లో పనిచేసేందుకు అవకాశం కల్పించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ లకు ధన్యవాదాలని పేర్కొంది. జాతీయ మహిళా కమిషన్‌లో తన సేవలకు కొన్ని పరిమితులు ఉండటంతో, ఇప్పుడు రాజీనామా తర్వాత తనను తాను పూర్తిగా బీజేపీ మిషన్‌కు అంకితం చేసుకునే వీలు కలుగుతుందని ఆమె తన పోస్టులో వెల్లడించారు. తాను ఇప్పుడు హృదయపూర్వకంగా సేవ చేయడానికి స్వేచ్ఛను కలిగి ఉన్నట్లు చెప్పారు. క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్న తరుణంలో చెన్నైలోని బీజేపీ కార్యాలయం 'కమలాలయం'లో జరిగే జెండా కార్యక్రమానికి హాజరుకానున్నట్లు ప్రకటించారు. తమిళనాడులో రాజకీయంగా ఎదగాలని అనుకుంటున్న బీజేపీకి ఖష్బూ సుందర్ ప్రముఖ నాయకురాలిగా ఉన్నారు. కాగా ఖుష్బు నిర్ణయాన్ని ఆమె మద్దతుదారులు స్వాగతించారు.

# నెలాఖరులోగా 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్?

జమ్ముకశ్మీర్ సహా 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. అమర్‌నాథ్ యాత్ర ముగిసిన వెంటనే హర్యానా, జార?ండ్, మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించేందుకు సన్నద్ధమవుతున్నది. ఆగస్టు 19 లేదా 25వ తేదీలోగా ఆ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ప్రకటించవచ్చని సంబంధిత వర్గాల సమాచారం. ఇందులో భాగంగానే ఇటీవల చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ జమ్ము కశ్మీర్ హర్యానా అధికారులతో సమావేశమయ్యారు. సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియ దాదాపు 40 రోజులు పట్టనుండగా, సెప్టెంబర్, అక్టోబర్ నెల్లో ఎన్నికలు నిర్వహించవచ్చని భావిస్తున్నారు. అయితే జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న ఉగ్రవాద దాడుల దృష్ట్యా అక్కడ ఎన్నికలు నిర్వహిస్తుందా లేదా అన్న సందేహాలు వినిపించాయి. దీనిపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ స్పందిస్తూ.. జమ్మూ కాశ్మీర్‌లో ఏ శక్తీ కూడా ఎన్నికలను వాయిదా వేసే ఆలోచన చేయడం లేదన్నారు. దీంతో దాదాపు పదేళ్ల తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో 90 స్థానాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీ పదవీకాలం నవంబర్ 3తో ముగియనుంది. చివరిసారిగా 2019లో హర్యానా, మహారాష్ట్రలో అక్టోబర్ 21 న ఎన్నికలు జరిగాయి. ఫలితాలు కూడా అక్టోబర్ 24న వచ్చాయి. ఆగస్టు 11-12 తేదీల్లో ఎన్నికల సంఘం హర్యానా సీఈవో పంకజ్ అగర్వాల్, రాజకీయ పార్టీలు, ఇతర ఏజెన్సీలతో సమావేశం నిర్వహించింది. కమిషన్ హర్యానాకు ఆగస్టు 25న ఎన్నికలను ప్రకటించవచ్చని భావిస్తున్నారు.

ఇక నవంబర్ 26వ తేదీతో మహారాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం ముగియనుంది. ఈసారి నవంబర్‌లో దీపావళి తర్వాత ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. అక్టోబర్ రెండో వారంలో మహారాష్ట్రలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీపావళి తర్వాత నవంబర్‌లో ఎన్నికలు నిర్వహించి నవంబర్ 20లోగా ఫలితాలు ప్రకటించాలి.

# ఆఫ్రికాలోని 13 దేశాల్లో విస్తరిస్తున్న ఎంపాక్స్

- గతేడాదితో పోలిస్తే మరణాలు 19శాతం ఎక్కువగా
- ఇప్పటి వరకు 14వేలకుపైగా కేసులు నమోదు
- మొత్తం ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య524 మంది
- హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ




న్యూ డిల్లీ ఆగష్టు ఆఫ్రికాలోని 13 దేశాల్లో ఎంపాక్స్ విస్తరిస్తున్నది. ఇందులో 96శాతానికిపైగా కేసులో కేవలం కాంగోలో మాత్రమే గుర్తించారు. మరో వైపు కొత్తగా వెలుగులోకి వచ్చిన వేరియంట్.. మరింత వ్యాప్తి చెందుతున్నది. దాంతో మరణాల రేటు సుమారు 3-4శాతం ఉంటున్నది. ఆ క్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్‌ను హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. గత రెండేళ్లలో ఎంపాక్స్‌ను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించడం ఇది రెండోసారి. కాంగోలో ఎంపాక్స్ రోజురోజుకు విస్తరిస్తున్నది. దాంతో పాటు చుట్టుపక్కల ఉన్న దేశాలకు సైతం అంటువ్యాధి సోకుతున్నది.

ఎంపాక్స్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని ప్రకటించింది. ఆఫ్రికాఖండంలో ఈ వైరస్‌కు వ్యాక్సిన్ పరిమిత సంఖ్యలో ఉండడం మరింత ఆందోళన కలిగిస్తున్నది. ఈ వారంలో ప్రారంభంలో ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ కంట్రోల్ ప్రకారం.. ఎంపాక్స్‌తో 500 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. దాంతో ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ.. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు అంతర్జాతీయ సహాయం కోసం పిలుపునిచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసన్ వైరస్ ఉధృతిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపాక్స్‌పై అందరూ ఆఫ్రికాతో పాటు ఇతర ప్రాంతాల్లోనే విస్తరించే ప్రమాదం ఉందన్నారు. వివిద దేశాల్లో అనేక రకాలుగా ఎంపాక్స్ వ్యాప్తి చెందుతుందన్నారు. అయితే, ఈ ఏడాది 13 దేశాల్లో ఎంపాక్స్ వైరస్ సోకినట్లు ఆఫ్రికా సీడీసీ వెల్లడించింది. మొత్తం కేసులు, మరణాల్లో 96శాతానికిపైగా కాంగోలోనే ఉన్నాయి. గతేడాదితో పోలిస్తే కేసులు 160శాతం, మరణాలు 19శాతం ఎక్కువగా ఉండడం మరింత ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇప్పటి వరకు 14వేలకుపైగా కేసులు నమోదయ్యాయి. మొత్తం 524 మంది ప్రాణాలు కోల్పోయారు. కాంగోలో 70శాతం కేసులు 15 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లల్లోనే ఉన్నాయని.. 85శాతం మరణాల్లో వారే ఉన్నారని ఆఫ్రికా సీడీసీ పేర్కొంది. దక్షిణాఫ్రికా అంటువ్యాధుల నిపుణుడు సలీం అబ్దుల్ కరీమ్ మాట్లాడుతూ తాము ఆఫ్రికా చుట్టుపక్కల ఉన్న పొరుగుదేశాలకు సైతం ఎంపాక్స్ ముప్పు ఉందన్నారు. కాంగాలో వ్యాపిస్తున్న ఎంపాక్స్ కొత్త వేరియంట్‌తో మరనాలు రేటు దాదాపు 3-4శాతం ఉందని చెప్పారు. 2022లో ఎంపాక్స్ 70 కంటె ఎక్కువ దేశాలను ప్రభావితం చేసిన విషయం తెలిసిందే. కాంగో ఎంపాక్స్ రెస్పాన్స్ కమిటీ కోఆర్డినేటర్ క్రిస్ కాసిటా ఒసాకో మాట్లాడుతూ.. నాలుగు మిలియన్ డోసుల ఎంపాక్స్ వ్యాక్సిన్ కావాలని కాంగో అధికారులు కోరారని.

. ఇందులో ఎక్కువగా 18 సంవత్సరాలలోపు పిల్లలకు వినియోగించనున్నట్లు తెలిపారు. అమెరికా, జపాన్ దేశాలు వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

# మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులు

## .. ఒడిశా ప్రభుత్వం సంచలన నిర్ణయం

దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేళ ఒడిశా ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు శుభవార్త అందించింది. మహిళా ఉద్యోగినిలకు ఒక రోజు నెలసరి సెలవు పాలసీని ప్రవేశపెడుతున్నట్లు గురువారం ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఇది వర్తిస్తుందని వెల్లడించింది. ఈ మేరకు కటక్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర డిప్యూటీ సీఎం పార్వతి పరీదా ఈ కీలక ప్రకటన చేశారు. ఈ పాలసీ తక్షణమే అమల్లోకి వస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా ఉద్యోగులు ప్రతినెలా తమ రుతుక్రమంలో తొలి లేదా రెండో రోజు ఈ సెలవు ను తీసుకునేలా దీన్ని రూపొందించినట్లు తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్యం, శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

బిహార్ రాష్ట్ర ప్రభుత్వం 1992 నుంచే అక్కడి ప్రభుత్వ ఉద్యోగినులకు రెండు రోజుల నెలసరి సెలవును ఇస్తోంది. ఇక, కేరళ ప్రభుత్వం కూడా విద్యార్థినులకు మూడు రోజుల నెలసరి సెలవులను ప్రకటించింది. అనంతరం హైదరాబాద్ లోని నల్సార్ యూనివర్శిటీ ఆఫ్ లా, అస్సోంలోని గుహవాటి విశ్వవిద్యాలయం. తేజ్‌పూర్ విశ్వవిద్యాలయం, చండీగఢ్ లోమహిళలకు నెలసరి సెలవులపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతున్న వేళ ఒడిశా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. మహిళలకు మూడు రోజుల నెలసరి సెలవులు ఇవ్వాలంటూ 2022లో పార్లమెంటులో ఓ బిల్లును ప్రతిపాదించినప్పటికీ ఇప్పటికీ దానికి ఆమోదముద్ర పడలేదు. మరోవైపు, ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఈ అంశంపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. "మహిళలకు నెలసరి సెలవులు ఇస్తే వారు మరింత ఎక్కువగా ఉద్యోగాల్లో చేరేందుకు ప్రోత్సహించినట్లు అవుతుందని, అయితే, వీటిని తప్పనిసరి చేయాలని యజమానులను బలవంతపెడితే అది ప్రతికూల పరిస్థితులకు దారితీయొచ్చని, మహిళలను ఉద్యోగాల్లో నియమించుకునే అవకాశాలు కూడా తగ్గొచ్చని, అది మేం కోరుకోవట్లేదని,

మహిళల ప్రయోజనాల కోసం కొన్నిసార్లు మనం చేసే ప్రయత్నాలు వారి భవిష్యత్తుకు అడ్డంకిగా మారొచ్చని కూడా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ని వంజాబ్ యూనివర్సిటీలు సైతం తమ విద్యాలయాల్లో చదువుకునే విద్యార్థినులకు నెలసరి సెలవులు ప్రకటించడం గమనార్హం.

# తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా

## – ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్ : తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. అటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి ప్రముఖ రంగాల్లో మహీంద్రా గ్రూపు సంస్థలకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమైన స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి చైర్ పర్సన్ గా కొనసాగాలను కోరారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్స్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఏడాది పాటు పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, ఆగస్టు15 : ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్. వేణుగోపాల నాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత రావు, సంయుక్త కార్యదర్శులు చిలుకూరి హరిప్రసాద్, రమేష్ వైట్ల, కోశాధికారి ఎ. రాజేష్, కార్యవర్గ సభ్యులు వసంత్, బాపు రావు, ఎం. రమాదేవి, టి. శ్రీనివాస్ తో పాటు ప్రెస్ క్లబ్ సీనియర్ సభ్యులు హాజరయ్యారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని అధ్యక్షులు వేణుగోపాల నాయుడు సూచించారు. ఆనాటి పోరాట యోధుల త్యాగ ఫలితంతో మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నామని అన్నారు. నేటి తరానికి వారి త్యాగాలను వివరించాలన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో అందరూ భాగస్వామ్యులు కావాలని వేణుగోపాల నాయుడు కోరారు.



అక్షర విజేత




## సంపాదకీయం

# దేశంలో విజృంభిస్తున్న నిరుద్యోగం!

నిరుద్యోగం అనేది భారతదేశ ఆర్థిక రంగాన్ని సవాలు చేస్తూనే ఉన్న ఒక క్లిష్టమైన సమస్య. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో ఎన్నడూ లేనంతగా నేడు నిరుద్యోగ పరిస్థితిని దేశం దారుణంగా ఎదుర్కొంటున్నది. స్వతంత్ర ఆలోచనా సంస్థ అయిన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (%జవీ×జు%) నుండి తాజా డేటా ప్రకారం, భారతదేశంలో నిరుద్యోగిత రేటు 2024 జూన్‌లో 9.2 శాతంగా ఉంది, ఇది 2024 మేలో 7 శాతం నుండి గణనీయంగా పెరిగింది. %జవీ×జు% యొక్క కన్స్యూమర్ పిరమిడ్స్ హౌస్‌హెూల్డ్ సర్వే ప్రకారం జూన్ 2024లో మహిళా నిరుద్యోగం జాతీయ సగటు కంటే 18.5 శాతానికి చేరుకుంది. ఇది గత ఏడాది ఇదే కాలంలో 15.1 శాతం పెరిగింది. అదే సమయంలో, పురుషుల నిరుద్యోగం 7.8 శాతంగా ఉంది, ఇది జూన్ 2023లో 7.7 శాతం కంటే కొంచెం ఎక్కువగా ఉంది. గ్రామీణ భారతంలో నిరుద్యోగిత రేటు సగటున 7 శాతం కంటే ఎక్కువగా ఉండగా, పట్టణాల్లో 8 నుంచి 10 శాతం ఉన్నట్టు ఈ డేటా వెల్లడించింది. కార్మిక భాగస్వామ్యం కూడా 42.9 నుంచి 39.8 శాతానికి పడిపోవడంతో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఉపాధి పొందుతున్న వారి సంఖ్య పెరగడం లేదని, ఏండ్లకేండ్లు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోకపోవడం, ప్రైవేటు ఉద్యోగాల కల్పన లేకపోవడంతో నిరుద్యోగిత రేటు అంతకంతకూ పెరుగుతున్నదని %జవీ×జు% ఆందోళన వ్యక్తం చేసింది. లేబర్ పార్టిసిపేషన్ రేటు (%ూ=%) మేలో 40.8 శాతం నుండి 2024 జూన్‌లో 41.4 శాతానికి, జూన్ 2023లో 39.9 శాతానికి పెరిగింది. గ్రామీణ నిరుద్యోగిత రేటు మేలో 6.3 శాతం నుంచి జూన్‌లో 9.3 శాతానికి పెరిగింది. పట్టణ నిరుద్యోగిత రేటు 8.6 శాతం నుంచి 8.9 శాతానికి పెరిగింది. 2024–25 బడ్జెట్‌లో జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రం నిధుల కోత పెట్టింది. అదేవిధంగా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను బలోపేతం చేయడంపై శ్రద్ధ చూపకపోవడం, జాతీయ జీవనోపాధి మిషన్, గ్రామీణ గృహ నిర్మాణ పథకం, తదితర సంక్షేమ రంగాలకు కూడా కేంద్రం బడ్జెట్ కేటాయింపుల ప్రభావం ఉపాధి కల్పనపై తీవ్రంగా పడుతోంది. స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా పథకాలు అటకెక్కడంతో నిరుద్యోగిత రేటు అమాంతం పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు సృష్టించకపోగా ఉన్న ఉద్యోగాల్లో కూడా కోత పెడుతుండటంతో నిరుద్యోగుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. దేశంలోని మొత్తం 389 ప్రభుత్వరంగ సంస్థల్లో 2014లో 16.9 లక్షల ఉద్యోగులు ఉండగా, 2022 లో ఈ సంఖ్య 14.6 లక్షలకు తగ్గింది. ఒక్క బీఎస్ఎన్ఎల్‌లోనే గత తొమ్మిదేండ్లలో లక్షా 81వేల మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయా రు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామంటూ ఇచ్చిన హామీ ప్రకారం లెక్కేసుకున్నా.. గడిచిన పదేండ్లలో కొత్తగా 20 కోట్ల ఉద్యోగాల సృష్టి జరగాలి. అయితే, ప్రభుత్వ రంగంలో కేంద్రం కేవలం 7 లక్షల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. అంటే ఏడాదికి సగటున 70 వేల పోస్టులను మాత్రమే నింపింది. ఇచ్చిన హామీలో ఇది 0.35 శాతం కూడా కాదు. భారతదేశ జనాభా 140 కోట్లు, పనిచేయగల మొత్తం శ్రామికశక్తి 85 కోట్లు. అర్హతకు తగిన ఉద్యోగం కోసం వేచిచూస్తూ ఇతర పనులు చేస్తున్నవారు 32.8 కోట్లు, పనికి తగిన వేతనం పొందుతున్న వారు 30.4 కోట్లు, డిగ్రీ పూర్తయ్యి ఇప్పటికిప్పుడు ఉద్యోగం కావలసినవారు 21.8 కోట్లు... డిగ్రీ పూర్తయిన 42% మందికి ఉద్యోగాలు లేనే లేవు. పదేండ్లలో భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం అక్షరాల 7 లక్షలు . కేవలం 5 కిలోల ఉచిత రేషన్ నిరుద్యోగాన్ని ఎలా రూపుమాపుతుందో అర్థం చేసుకోవాలి. ఉపాధిని అందించేవి ప్రధానంగా మూడు రంగాలు ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలు. ప్రైమరీ సెక్టార్‌లో వ్యవసాయం, సెకండరీ సెక్టార్‌లో తయారీ, తృతీయ రంగంలో సేవలు ఉన్నాయి. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో, త్రిభుజాకార ప్రాథమిక రంగంలో ఉపాధి తక్కువగా, ద్వితీయ, తృతీయ రంగాల్లో ఎక్కువగా ఉత్పత్తి చేయబడుతుంది. ఇక్కడ ప్రధాన సమస్య ఏమిటంటే, భారత ప్రభుత్వం క్రోనీ క్యాపిటలిస్ట్ విధానమే, దీనివల్లే భారత దేశంలో తయారీ రంగం చాలా బలంగా మారడం లేదు. %మీవీజు% రంగానికి వ్యాపారాన్ని సులభతరం చేయడం అతిపెద్ద సమస్యగా మారుతోంది. విద్య నైపుణ్యాభివృద్ధి నాణ్యమైన విద్య, వృత్తి శిక్షణకు ప్రాపృతను మెరుగుపరచడం, డిమాండ్ నైపుణ్యాలపై దృష్టి సారించడం. అలాగే ఆర్థిక వైవిధ్యం వ్యవసాయంపై ఆధారపడటాన్ని తగ్గించడానికి తయారీ, పర్యాటకం సేవల వంటి రంగాలలో వృద్ధిని ప్రోత్సహించడం. అలాగే జాబ్ క్రియేషన్ ఇనిషియేటివ్స్ ఉపా ధి అవకాశాలను పెంచడానికి మేక్ ఇన్ ఇండియా, స్టార్ట్–అప్ ఇండియా డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను చిత్త శుద్ధితో అమలు చేయాలి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులలో ఇన్వెస్ట్ చేయాలి, నిర్మాణరంగం, సంబంధిత పరిశ్రమలలో ఉద్యోగాలను సృష్టించాలి. గ్రామీణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, గ్రామీణ మౌలిక సదుపాయాలు, సేవలలో ఉద్యోగాలను సృష్టించడంపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పౌర సమాజం మధ్య సమన్వయం అవసరం. నిరుద్యోగం మూల కారణాలను పరిష్కరించడం ద్వారా, భారతదేశం మరింత సమగ్రమైన, స్థిరమైన వృద్ధి నమూనా సృష్టించగలదు.

# బాపూజీ సన్నిహిత సహచరులు



భారత స్వాతంత్ర్యోద్యమంలో అనేకమంది తమ ధన ప్రాణాలను పణంగా పెట్టారు. హిందువులూ, ముస్లిములూ భాగస్వాములై గాంధీజీతో భుజం భుజం కలిపి నడిచారు. అందులో ముస్లింల సంఖ్య లెక్కకు మిక్కిలి. ఈసందర్భంగా కొందరిగురించైనా తెలుసుకోవడం ఎంతైనా సముచితం. గాంధీజీ స్వగ్రామమైన పోరు బందర్ లో దాదా అబ్దుల్లా ఆందం జవేరీ అనే ఒక ప్రఖ్యాత ముస్లిం వ్యాపారి ఉండేవారు. ఆయనకు దక్షిణాఫ్రికాలో వ్యాపారాలున్నాయి. అక్కడి తన కంపెనీ న్యాయవాదులకు సహకరించేందుకు తన గ్రామస్తుడైన గాంధీజీని దక్షిణాఫ్రికా పిలిపించుకున్నారు. అప్పటినుండి ఆయనకు అన్ని విషయాల్లో సహకరిస్తూ మార్గదర్శిగా నిలిచారు. దక్షిణాఫ్రికాలో భారతీయులు ఎదుర్కొంటున్న వివక్షను గాంధీజీకి వివరించి, దానికి వ్యతిరేకంగా పోరాడడానికి, ' నాటల్ ఇండియన్ కాంగ్రెస్ ' అనే ఒక సంస్థను ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా దాదా అబ్దుల్లా, కార్యదర్శిగా గాంధీజీ ఎంపికయ్యారు. మరికొంతమంది ప్రముఖులు ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, సభ్యులుగా నియమితులయ్యారు. దాదా అబ్దుల్లా జీవించి ఉన్నంతవరకు గాంధీకి వెన్నుదన్నుగా ఉండి, ఆయనకు మార్గదర్శకులుగా నిలిచారు. 'ప్రజాసేవ చేయాలనే కోరిక, దానికి కావలసిన శక్తినాకు దాదా అబ్దుల్లా సహచర్యంలోనే లభించాయి'. అని గాంధీజీ తన ఆత్మకథలో రాసుకున్నారు. దక్షిణాఫ్రికాలో వివక్షకు వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించిన గాంధీజీ భారత దేశానికి వచ్చీరాగానే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా చంపారన్ రైతాంగ పోరాటాన్ని భుజానికెత్తుకున్నారు. చంపారన్ రైతాంగ పోరాట నాయకులు షేక్ గులాబ్ , ముహమ్మద్ మోనిస్ అన్సారీ గాంధీజీకి కుడి భుజంగా నిలిచి సహకరించారు. దక్షిణాఫ్రికాలో జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి విజయుడైవచ్చిన గాంధీజీకి ఇక్కడ కూడా వివక్ష తప్పలేదు. తొలుత పాట్నాలోని బాబూ రాజేంద్రప్రసాద్ (అప్పటికాయన న్యాయవాదే) ఇంట్లోకి ఆయనకు అనుమతి లేకుండా పోయింది. ఆసమయాన రాజేంద్ర ప్రసాద్ ఇంట్లో లేరు. బావిలో నీళ్ళుతోడుకోడానికి, ఇంటి మరుగుదొడ్డి వాడుకోడానికి గాని ఆయనకు అనుమతి లభించలేదు. ఈ విషయాలను గాంధీజీ తన ఆత్మకథలో రాసుకోవడమే కాకుండా, కొడుకు మణి లాల్ గాంధీకి ఉత్తరం ద్వారా తెలియజేశారు. అప్పుడాయనకు పాట్నా గ్రామస్తుడైన తన లండన్ సహచరుడు అడ్వకేట్ మౌలానా మజ్హరుల్ హఖ్ గుర్తుకొచ్చారు. బాబూజీ ఇంట తనకెదురైన పరిస్థితిని వివరిస్తూఆయనకు కబురు పెట్టారు. వెంటనే మజ్హరుల్ హఖ్ ఆఘమేఘాల మీద గాంధీజీ దగ్గరికొచ్చి, ఆయనకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. తరువాత ఆయన చంపారన్ చేరుకొని అక్కడి రైతుల గోసను విన్నారు. నీలిమందు సాగుచేయాలని ఆంగ్లపాలకులు తమపై జరుపుతున్న దౌర్జన్యాలను రైతులు గాంధీజీకి ఏకరువు పెట్టారు. చంపారన్ రైతుల్లో గాంధీజీకి ఉన్నఆదరణ, తదనంతర పరిణామాలనూ పసిగట్టిన ఆంగ్లఅధికారి ఇర్విన్ గాంధీ అడ్డుతొలగించుకోవాలని పథకం పన్నాడు. గాంధీజీని భోజనానికి ఆహ్వానించి, ఆయనకు విషమిచ్చి చంపేబాధ్యతను తనవంట మనిషి బతఖ్ మియా అన్సారీకి అప్పగించాడు. గాంధీజీని చంపితే ఊహకు అందని బహుమతులతో సత్కరిస్తానని, లేకపోతే నరకం చూపిస్తానని భయపెట్టాడు. కాని బతఖ్ మియా తన ప్రాణాలకు తెగించి బాపూజీ ప్రాణాలు రక్షించారు. ఆంగ్లేయుల కుట్రల నుండి బాపూజీ ప్రాణాలు కాపాడి భారత స్వాతంత్రోద్యమానికి నాయకత్వాన్ని అందించారు. చంపారన్ రైతాంగ పోరాటంలో విజయం సాధించిన గాంధీజీ భారత జాతీయ ఉద్యమంలోకి దూకారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో ' అలీ బ్రదర్స్ ' గా ప్రసిద్ధి గాంచిన ముహమ్మద్ అలీ జౌహర్ , షౌకత్ అలీజౌహర్ లఅండ గాంధీజీకి కొండంత బలాన్నిచ్చింది. వారితో గాంధీజీ ఎంతగా కలిసిపొయ్యారంటే, ఆబాదీబానూకు తాను మూడవ సంతానమని చెప్పుకుంటూ, ఆమెను అమ్మా అని పిలిచేవారు. స్వాతంత్రోద్యమంకోసం ఆమె గాంధీజీకి భారీ మొత్తంలో ఆర్థిక సహాయం అందించేవారు. ఉద్యమ అవసరాలకోసం గాంధీజీని ఆపద్బాంధవుడిలా ఆదుకున్న మరో సహచరుడు ఉమర్ సుభానీ. బొంబాయిలో ఏమీటింగు జరిగినా అందులో సగానికి సగం ఉమర్ సుభానీ ఒక్కడే భరించేవారు. 1921 లో ' తిలక్ స్వరాజ్య నిధి' కి విరాళాలు సేకరించే సమయాన గాంధీజీకి బ్లాంక్ చెక్కు ఇచ్చి'ఎంతకావాలో రాసుకోండి' అన్న ఉదార గుణ సంపన్నుడు సుభానీ. గాంధీజీ మరో ప్రాణ స్నేహితుడు, దక్షిణాఫ్రికా నుండి కుటుంబంతో సహా గాంధీజీ వెంట భారత దేశానికి వచ్చేసిన మిత్రుడు ఇమాం అబ్దుల్ ఖాదిర్ బావజీర్ . గాంధీజీ ఆయన్ని ప్రేమగా ' ఇమాం సాబ్' అని పిలుచుకునేవారు. ఆయన సతీమణి, ఇద్దరు కుమార్తెలు కూడా ఆశ్రమంలోని ప్రెస్ లో పనిచేసేవారు. గాంధీజీ ఇమాం సాహెబ్ ను తన సోదరునిగా పరిగణిస్తూ, ఆయన కూతురు ఫాతిమా బేగం వివాహం స్వయంగా దగ్గరుండి జరిపించారు. 1920 ఏప్రిల్ 2 వ తేదీన జరిగిన ఈ వివాహ వేడుకకు సంబంధించి గాంధీజీ పేరున ప్రచురితమైన ఆహ్వాన పత్రిక భారత జాతీయోద్యమ సాహిత్య చరిత్రలో కలికితురాయిగా నిలిచిపోయింది. తను పెళ్ళిపెద్దగా వ్యవహరించి జరిపిన ఈవివాహ విశేషాలను స్వయంగా గాంధీజీ తన' నవ జీవన్ ' పత్రికలో విశేషంగా ప్రచురించారు. గాంధీతో కలిసి నడిచిన మరో సహచరుడు, స్వాతంత్ర్య సమరయోధుడుఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ . సరిహద్దు గాంధీగా ప్రసిద్ధుడు. 'ఆయుధం పట్టుకొని యుద్ధం చేసే పఠాన్ కన్నా అహింసను ఆయుధంగా ధరించిన ఈ పఠాన్ చాలా ప్రమాదకారి' అని బ్రిటీష్ పాలకులతో అనిపించుకున్న ధీరోదాత్తుడు. 'ఖుదాయి ఖిద్మత్ గార్' పేరిట భారత స్వాతంత్ర్య పోరాటానికి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన శాంతికాముకుడు. 1969 లో గాంధీజీ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి వచ్చిన ఖాన్ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ, ' మీరు బుద్ధుడిని మరచిపోయినట్లుగానే గాంధీని మరచి పోతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కనుక గాంధీతో పాటు, సరిహద్దు గాంధీని కూడా స్మరించుకోవలసిన కర్తవ్యం మనపై ఉంది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ – ఈయన మహాత్మాగాంధీకి అత్యంత సన్నిహితుడు. జాతి గర్వించదగ్గ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. 1920 లో తొలిసారి గాంధీజీని కలుసుకున్నది మొదలు చివరివరకు ఆయనతో భుజంభుజం కలిపి నడిచారు. అహింసా మార్గాన ఖిలాఫత్ – సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. దేశ విభజనను నిర్ద్వందంగా వ్యతిరేకించారు. పదేళ్ళకు పైగా జైలు జీవితం గడిపారు. భారత దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలందించారు. ఈవిధంగా అసంఖ్యాకమంది ముస్లింలు గాంధీజీకి మిత్రులుగా, ఉద్యమ భాగస్వాములుగా వెలుగొందారు. నేటి మన దేశ పరిస్థితుల దృష్ట్యా సంక్షిప్తంగానైనా స్వాతంత్రోద్యమంలో ముస్లింల భాగస్వామ్యానికి సంబంధించిన వాస్తవాలను ప్రజలకు పరిచయం చేయడం, ముఖ్యంగా యువతరానికి తెలియజేయడం మనందరి కర్తవ్యం.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సమస్యల సవాళ్ళు స్వాగతాలు !

భరతమాత హృదయం అఖండం, అద్వీతీయం. పరాయి పాలనకు చరమగీతం పాడిన భారత పౌరులు స్వేచ్ఛాగీతాలు ఆలపిస్తూనే శుద్ధ సందర్భం. 15 ఆగష్టు 1947 రాత్రి వేళ శ్వేతజాతీయుల పరాయి పాలనకు స్వస్తి పలికి, స్వేచ్ఛా గాలులు పీల్చింది స్వర్ణ భారతి. గత 77 ఏండ్లుగా స్వతంత్ర భారతంలో తనదైన పటిష్ట భారత రాజ్యాంగం అమలులోకి రావడంతో "సార్వభౌమ సోషలిస్ట్ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర భారతి"కి పూర్ణ స్వరాజ్యం సిద్ధించినట్లు అయ్యింది. 26 నవంబర్ 1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్/రాజ్యాంగ సభ ఆమోదించడం జరిగిందని మనకు తెలుసు. నేడు దేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజల్లో దేశభక్తి భావనలను జాగృతం చేస్తున్నది. "ఘర్ ఘర్ మే తిరంగా" నాట్యమాడుతున్నది. విపత్తులు కమ్మిన కారుమబ్బుల అకాలంలో కూడా ఇండియా కొంత నిగ్రహాన్ని ప్రదర్శించి, బయట పడి అభివృద్ధి దిశగా వడివడిగా నడవడం సంతోషదాయకం. భారత భవ్య సౌభాగ్యాన్ని స్మరించుకుంటూ, మనల్ని వెంటాడుతున్న సమస్యల సవాళ్ళను గుర్తు చూసుకోవలసిన, సమాధానాలు శోధించవలసిన శుభ సందర్భమిది.



అయోధ్యలో బాలరాముడు కొలువైన శుభ వేళ దేశమంతా రామనామంతో ప్రతిధ్వనిస్తోంది. గత ఏడున్నర దశాబ్దాలకు పైగా స్వతంత్ర, గణతంత్ర భారతం సమగ్రాభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేసే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నది. మరో వైపు దేశ నలుమూలల పలు ప్రధాన సమస్యల విష వలయాలు విస్తరిస్తూనే ఉన్నాయి. విదేశీ ఉగ్ర మూకలు మన సమైక్యతకు తూట్లు పొడిచే విఫలయత్నాలను చేస్తూనే ఉన్నారు. నేటి గణతంత్ర దినోత్సవ శుభసమయాన ప్రతి ఒక్కరు తాను ఎదుగుతూ దేశ సుస్థిరాభివృద్ధిలో భాగస్వామ్యం తీసుకోవలసిన అగత్యం ఏర్పడింది. వ్యవసాయ ఉత్పత్తులు, శాస్త్ర సాంకేతికాభివృద్ధి ఫలాలు, ప్రపంచంలోనే నైపుణ్య యువ దేశంగా నిలవడం, మహమ్మారులను సమర్థవంతంగా ఎదుర్కోవడం, ప్రజారోగ్య ప్రగతి, విద్య వనరులు, నైపుణ్య యువభారత నిర్మాణం లాంటి పలు రంగాల్లో కొంత ప్రగతి సాధించామని అంగీకరించాల్సిందే. అంతరిక్ష పరిశోధనలు, డిజిటల్ యుగ పుణాదులు, అంతర్జాతీయ గుర్తింపులు, పునరుత్పాదక శక్తి వనరులు, పారిశ్రామిక ప్రగతి రథ గమనాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విస్తరణలు, సర్వ శక్తివంతమైన త్రివిధ దళాలు, స్మార్ట్‌ఫోన్ సంచలనాలు, ఆర్థిక పటిష్టతలు, ఆటోమొబైల్ ఉరుకులు పరుగులు, వ్యవస్థీకృత సంస్కరణలు, కృత్రిమ మేథోయుగం వైపు పయనాలు లాంటి రంగాల్లో భారతం కొంత ప్రగతిని సాధించిందనటంలో అతిశయోక్తి కాదు. నేటి స్వాతంత్ర్య దినోత్సవ సంతోష వేడుకల సమయంలో దేశాన్ని పలు సంక్లిష్ట సమస్యలు చుట్టుముడుతూ అభివృద్ధి నిరోధకాలుగా నిలుస్తునే ఉన్నాయి. దేశవ్యాప్తంగా అవినీతి మహమ్మారిలు విస్తరించడం, అధిక జనాభా విస్పొటనం, సురక్షిత నీరు ఇంకిపోవడం, వెర్రతలలు విసురుతున్న సామాజిక మాధ్యమాలు, రాక్షస నీచ రాజకీయాలు, నిరుద్యోగ దయ్యం, నిరక్షరాస్యత సంక్షోభం, కార్బన్ ఉద్గారాల చీకట్లు, పారిశుద్ధ్య కంపు, ప్రజారోగ్య తరుగు, పేదరిక సింద్రోమ్, పలుచబడుతున్న సుపరిపాలనలు, రెచ్చిపోతున్న ప్రపంచీకరణ భూతం, భావ/పర్యావరణ కాలుష్య కోరలు విస్తరించడం, గాల్లో దీపాలైన మహిళా భద్రత, రెచ్చి పోతున్న అసమానతల భూతం, ఉత్తదవుతున్న ఉన్నత విద్య కలలు, మౌళిక వసతుల లోటు, రైతుల వెతలు, కూడు గూడు గుడ్డ కోసం హాహాకారాలు, శ్రమ దోపిడి శాపాలు, వలసల వెతలు లాంటి పలు తీవ్రమైన సమస్యలతో భరతమాత అనారోగ్యం పాలవుతున్నది. దీనికి తోడుగా కులాల కుళ్లు, మతాల మంటలు, ప్రాంతీయ గోడలు, ఉగ్రవాదుల ఉన్మాదాలు, భాషాదురభిమానాలు, మత్తులో తూగుతున్న యువత, వరకట్న పిశాచాలు, స్వార్థ పరంపరల ఊడలు, బడుగుల బహు వేదనలు, అనైతిక రాజకీయాలు, అత్యాచార హత్యల విష శృంఖలాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, లింగ భేదభావాలు, బక్కచిక్కిన బాలలు, స్థూలకాయ సుందరులు, విలువల పతనాలు, ప్రలోభాల వరదల ఎన్నికలు లాంటి గంభీరమైన సంక్లిష్ట సామాజిక సమస్యలతో భారతం సతమతం అవుతున్నది. రాజ్యాంగ రచనకు ఏర్పాటు చేసిన కమిటీకి డా: బి ఆర్ అంబేడ్కర్ అధ్యక్షత వహించగా సభ్యులుగా డా: రాజేంద్ర ప్రసాద్?, కె యం మున్షీ, మహమ్మద్? షాదుల్లా, మాధవరావు, గోపాల స్వామి అయ్యంగార్ లాంటి దిగ్గజాలు రాజ్యాంగ రచనలో భాగస్వాములైనారు. స్వాతంత్ర్య పోరాటంలో జీవితాలను అర్పించిన మహా దేశభక్తులను స్మరించుకుంటూ, నేటి సమస్యలను ఆకలింపు చేసుకుంటూ, విశ్వ వేదికపై భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావడానికి సిద్ధపడదాం. మనం ఎదుగుతూనే సమాజ ఎదుగుదలకు సహకరిద్దాం. నవ్వుతూ నవ్వులను పంచుదాం. 2047 నాటికి "వికసిత్ భారత్" లక్ష్యాలను చేరుకొని 5 ట్రిలియన్ల ఎకానమీని సగర్వంగా సాధించి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో ముందు వరుసలో నిలవడానికి ప్రతి ఒక్క భారతీయ పౌరుడు కృషి చేయాలి. నవ యువత నైపుణ్య శక్తిగా మారాలి. శిలాజ ఇంధనాలకు స్వస్తి పలికి సాంప్రదాయేతర ఇంధనాలను వినియోగించాలి. శాంతి స్థాపనలో పౌరులు భాగస్వాములు కావాలి. అసమానతల తొలగింపులో ముందడుగు వేయాలి. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి. కులమత సామరస్యాన్ని పెంచి పోషించాలి. నైతికతను నమ్మి నడవాలి. అమ్మాయిలో అమ్మను దర్శించాలి. వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వాలి. అక్షరాస్యతను పరిపూర్ణం చేయాలి. అంతర్జాల వలలో చిక్కకుండా తెలివిగా వినియోగించుకోవాలి. అసాధ్యాలను సులభంగా సుసాధ్యాలు చేయాలి. 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభవేళ పౌరసమాజం సత్కార్యాల సాధనకు సత్వరమే భరతమాత బిడ్డలు ప్రతిజ్ఞ చేయాలి.


# కోల్‌కత్తా రేప్ కేసులో విస్తుపోయే నిజాలు

బెంగాల్ : కోల్‌కతా రేప్ కేస్.. ఇప్పుడు దేశవ్యాప్తంగా దీని గురించే చర్చించుకుంటున్నారు. చర్చించాలి కూడా.. ఎందుకంటే అత్యంత దారుణమైన ఘటన ఇది. ఓ ట్రైనీ డాక్టర్‌ను అత్యంత అమానుషంగా రేప్ చేసి చంపడం. అమానుషమంటే మామూలుగా కాదు. చిత్రవధ చేసి.. అత్యంత తీవ్రంగా హింసించి చంపడం. అది కూడా హాస్పిటల్‌లోనే ఈ దారుణం జరగడం. ఈ ఘటన ఓ రకంగా మేలుకొలుపు లాంటిది. మనుషుల్లో ఉన్న మృగాళ్ల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో తెలిపే ఘటన ఇది.కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్. ఆగస్టు 9 తెల్లవారుజామున 3 గంటల నుంచి 5 గంటల మధ్య జరిగింది ఈ ఘటన. సెమినార్ హాల్‌లో చదువుకుకొని అక్కడే నిద్రిస్తుంది ఓ ట్రైనీ డాక్టర్.ఆ సమయంలో అటువైపు వచ్చాడు సంజయ్ రాయ్ అనే నరరూప రాక్షసుడు. నిద్రిస్తున్న ఆ ట్రైనీ డాక్టర్‌పై తన ప్రతాపాన్ని చూపాడు. ఆమెను చిత్రవధ చేసి అత్యాచారం చేసి చంపాడు. తెల్లారిన తర్వాత కానీ ఆమె చనిపోయిన విషయాన్ని ఎవరూగుర్తించలేదు. ఈ ఘటన తర్వాత కోల్‌కతా మాత్రమే కాదు. బెంగాల్ మొత్తం అట్టుడికి పోయింది. నాట్ ఓన్లీ బెంగాల్ మొత్తం దేశమే ఈ ఘటన గురించి తెలుసుకొని షాక్ అయ్యింది.మృతురాలి అటాప్సీ రిపోర్ట్ చూస్తే మైండ్ బ్లాక్ అవ్వడం ఖాయం. నాలుగు పేజీల రిపోర్ట్‌లో ఒక్కొక్క లైన్ చదువుతుంటే ఒళ్లు గగుర్పాటుకు గురైందంటున్నారు పోలీసులు. ఒక్కొక్క విషయం చూస్తుంటే అసలు వాడు మనిషేనా? అనిపిస్తుంది. నిజానికి ఇది చెప్పడం భావ్యం కాదు. కానీ మనుషుల్లో పైశాచిక ప్రవర్తన ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి కాబట్టి చెబుతున్నాం. మృతురాలి మెడ విరిగిపోయింది. కడుపు, పెదవులు, చేతి వేళ్లు, ఎడమ కాలిపై తీవ్ర గాయాలయయ్యాయి.ఆమె అరిస్తే ఎక్కడ దొరికిపోతానన్న భయంతో.. ఆమెను గోడకేసి గట్టిగా నొక్కి పట్టి.. ఆమె ముక్కు, గొంతును గట్టిగా బిగించిపట్టుకున్నాడు. ముఖాన్ని గోడకేసి గట్టిగా కొట్టాడు. ఈ టైమ్‌లో ఆమె మొఖంపై కూడా గాయాలయ్యాయి. ఆఖరికి కళ్లపై కూడా గాయాలున్నాయి. ఇక ప్రైవేట్ పార్ట్స్, కళ్లు, గొంతు నుంచి కూడా రక్తస్రావమైంది. ఇవన్నీ చెబుతున్న మాకైతే రక్తం




మరిగిపోతుంది. అసలు వాడు మనిషేనా? అని మీకు అనాలనిపిస్తుందా? ఇంకో దారుణమైన విషయం ఏంటంటే.. ఆమె చనిపోయిన తర్వాత కూడా అత్యాచారం చేసినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. ఇవన్నీ విన్న తర్వాత ఆ అమ్మాయిని ఇంత చిత్రవధ చేసి చంపిన వాడు దొరికితే ఏదో ఒకటి చేయాలనిపిస్తుంది కదా? ఈ విషయాలన్నీ తెలుసుకున్నారు కాబట్టే.. కోల్‌కతాలో రగులుకున్న జ్వాలలు ఇంకా చల్లారడం లేదు.దారుణాలకు పాల్పడింది సంజయ్‌రాయ్ అని ప్రాథమికంగా నిర్ధారించారు పోలీసులు. అయితే ఈ దారుణంలో ఉన్నది రాయ్ ఒక్కడేనా..? లేక ఇంకేవరైనా ఉన్నారా? అనే విషయంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఓ బ్లూ టూత్ హెడ్‌సెట్ కారణంగా సంజయ్ రాయ్ దొరికాడు. హాస్పిటల్‌కు వచ్చేప్పుడు అతని మెడలో ఉన్న బ్లూటూత్ హెడ్‌సెట్.. వెళ్లేప్పుడు లేదు. దీంతో పోలీసులకు అనుమానం వచ్చింది. అతని ఇంటికి వెళ్లి తనిఖీలు చేసిన పోలీసులు రక్తపు మరకలు ఉన్న బట్టలను పిండినట్టు గుర్తించారు. అంతేకాదు అతని షూస్‌పై ఉన్న రక్తపు మరకలు మాత్రం అలానే ఉన్నాయి. ఆ బట్టలు పిండటం కూడా వెంటనే చేయలేదు. ఇంత దారుణం చేశాక ఇంటికి వెళ్లి హాయిగా పడుకున్నాడు. ఆ తర్వాత నిద్రలేచి బట్టలు పిండే సమయానికి పోలీసులు అక్కడికి చేరుకున్నారు.అసలింతకు ఎవరీ సంజయ్ రాయ్? అసలు హాస్పిటల్‌లో అతనికేం పని? సంజయ్ రాయ్ అనేవాడు ఓ కాంట్రాక్ట్ ఎంప్లాయి. అంతకుముందు ట్రాఫిక్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో వాలంటీర్‌గా చేశాడు. ఆ తర్వాత కోల్‌కతా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సివిల్ వాలంటీర్‌గా చేశాడు. ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజ్ వద్ద ఉన్న పోలీస్ ఔట్‌పోస్ట్‌లో పనిచేసేవాడు. మనోడు రెగ్యులర్ పోలీస్ కాకపోయినా.. పరపతి మాత్రం మామూలుగా లేదని తెలుస్తుంది. ఇదే వాడి పని. ఇక పర్సనల్ విషయానికి వస్తే.. సంజయ్‌కు నాలుగు పెళ్లిళ్లు అయ్యాయి. ముగ్గురు భార్యలు వీడితో వేగలేమని వదిలేశారు. నాలుగో భార్య.. క్యాన్సర్‌తో చనిపోయింది.పోలీసులు అరెస్ట్ చేసి ఇన్వెస్టిగేషన్ స్టార్ట్ చేయగానే మొత్తం కక్కేశాడు. ఈ దారుణానికి పాల్పడింది నేనే.. కావాలంటే ఉరి తీసుకొండి అని చెబుతున్నాడు. అంతేకానీ.. చేసిన పనికి ఏమాత్రం పశ్చాతాపం పడటం లేదు. అంతేకాదు.. విచారణలో భాగంగా అతడి ఫోన్‌ను సీజ్ చేసి పరిశీలించిన పోలీసుల దిమ్మ తిరిగిపోయింది. ఫోన్ నిండా పోర్న్ వీడియోసే ఉన్నాయని గుర్తించారు. అంతేకాదు.. సంజయ్ పెద్ద అని తేల్చారు.సంజయ్ ఏళ్లుగా అక్కడే పని చేస్తున్నాడు. అందరి మధ్య మంచితనం ముసుగేసుకొని చక్కర్లు కొట్టాడు. అతనిలో ఉన్న ఈ మృగవాంఛను ఎవరూ గుర్తించకుండా జాగ్రత్త పడ్డాడు. అదునుచూసి అత్యంత పైశాచికంగా దాడి చేశాడు. ఇలాంటి వారు మన మధ్య కూడా తిరుగుతుంటారు. సో కాస్త జాగ్రత్తగా ఉండటం చాలా మంచిది. ఇక హాస్పిటల్‌లోనే ఇలాంటి ఘటన జరగడం.. అక్కడి సెక్యూరిటీ అంశాలపై కూడా కొత్త డౌట్స్‌ను రేకెత్తించింది.కోల్ కతా లాంటి మహానగరంలో అంతమంది అంటే.. రోగులు, డాక్టర్లు, మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్.. ఇలా వందలాది మంది తిరిగే చోటున ఇలాంటి ఘటన జరగడం అత్యంత దారుణమనే చెప్పాలి. పనిచేసే చోట.. ఉండే చోట.. ఎక్కడా రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నిస్తూ పోరాటం చేస్తున్నారు డాక్టర్లు, నర్సులు. మరి వారికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఒక్క మమతా బెనర్జీ సర్కార్‌కే కాదు.. దేశవ్యాప్తంగా ఉన్న పాలకులందరికీ ఉంది. ఇప్పటికే ఈ కేసు విచారణను సీబీఐకు అప్పగించింది కోల్ కతా హైకోర్టు. మూడు వారాల్లో నివేదిక ఇవ్వాలంది. విచారణ సంగతి పక్కన పెడితే.. ఇలాంటి ఘటన మన మధ్య జరగదన్న గ్యారెంటీ అయితే లేదు. సో.. అమ్మాయిలూ.. ఆల్వేస్ బీ కేర్ ఫుల్.

## వేణుస్వామి అడ్డంగా ఇరుక్కున్నాడే



హైదరాబాద్: జ్యోతిష్యం పేరుతో సెలెబ్రిటీలపై ఇష్టమొచ్చినట్టు వ్యాఖ్యలు చేస్తూ ఎల్లప్పుడూ వివాదాల్లో ఉండే వేణు స్వామి, రీసెంట్ నాగ చైతన్య ? శోభిత నిశ్చితార్థం చేసుకున్న సందర్భంగా వారి జాతకం చెప్తూ, మరో మూడేళ్ళలో వీళ్ళు ఒక స్త్రీ కారణంగా విడిపోతారు అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్రమైన వివాదాలకు దారి తీసింది. ఇంతకు ఇలాంటి కామెంట్స్ ఆయన ఎన్ని చేసినా కూడా సమస్యల్లో చిక్కుకోలేదు. కానీ ఈసారి మాత్రం వేణు స్వామి కి చాలా పెద్ద దెబ్బ తగిలేలా ఉంది. ఆయనకి మహిళా కమిషన్ నుండి ఉత్తర్వులు వచ్చాయి.కొత్తగా నిశ్చితార్థం చేసుకున్న అమ్మాయి పట్ల అనుచితంగా, ఆమె అనుమతి లేకుండా జాతకం చెప్పడమే కాకుండా, ఆమె మనస్సు నొచ్చుకునేలా అలాంటి వ్యాఖ్యలు ఎందుకు చెప్పారో ఈ నెల 22 వ తారీఖున కమిషన్ కి వచ్చి వివరణ ఇవ్వాలని, లేనిచో చట్టపరమైన చర్యల కోసం ముందుకు పోతాము అంటూ ఉత్తర్వులు జారీ చేసారు. తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ రీసెంట్ గానే వేణు స్వామి చేసిన ఈ కామెంట్స్ పై మహిళా కమిషన్ కి ఫిర్యాదు చెయ్యగా, నేడు ఈ కార్యాచరణ జరిగింది. ఒకవేళ వేణు స్వామి కమిషన్ కి హాజరై వివరణ ఇవ్వకపోతే చట్టపరమైన చర్యలకు వాళ్ళు సిద్ధమైతే వేణు స్వామి అరెస్ట్ కాబోతున్నాడా? అంటే అవుననే చెప్పొచ్చు. ఎందుకంటే ఒకరి వ్యక్తిగత జాతకాలు వారి అనుమతి లేకుండా, పబ్లిసిటీ కోసం ఇష్టమొచ్చినట్టు వ్యాఖ్యలు చెయ్యడం ముమ్మాటికీ చట్టరీత్యా నేరమే. ఇకపోతే కాసేపటి క్రితమే వేణు స్వామి ని సమర్థిస్తూ ఆయన సతీమణి వీణ శ్రీవాణి ఒక వీడియో విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే. నిన్న మొన్నటి వరకు ఈమెపై సోషల్ మీడియా లో ఉన్న నెటిజెన్స్ కి ఎంతో గౌరవం ఉండేది. ఎందుకంటే ఈమె గొప్ప సంగీత కళాకారిణి.లైవ్ గా ఈమె చేసే సంగీత ప్రదర్శనలకు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. అంతే కాదు ఈమె అనేక టాలీవుడ్ ప్రీ రిలీజ్ ఈవెంట్స్ లో కూడా లైవ్ మ్యూజిక్ పెర్ఫార్మన్స్ ఇచ్చింది. అందులో పవన్ కళ్యాణ్ ? త్రివిక్రమ్ కాంబినేషన్ లో వచ్చిన అజ్ఞాతవాసి మూవీ ప్రీ రిలీజ్ ఫంక్షన్ కూడా ఉంది. అమాయకంగా కనిపించే ఈమె ఇంత మాట్లాడగలదా అని నేడు ఆమె విడుదల చేసిన వీడియో బైట్ ని చూసి ఆశ్చర్యపోతున్నారు నెటిజెన్స్. ఇదంతా పక్కన పెడితే వేణు స్వామి ఈ ఎన్నికలలో జగన్ ఓడిపోయిన వెంటనే ఇక సెలెబ్రెటీలకు జాతకాలు చెప్పను అంటూ, మళ్ళీ నాగ చైతన్య జాతకం చెప్పాడు. ఇప్పుడు మళ్ళీ ఆయన సెలెబ్రిటీల జోలికి రాను అంటుంటే ఎవ్వరూ నమ్మడం లేదు. ఆయన అసలు మారాడని, ఒక్కసారి ఆయన్ని అరెస్ట్ చేస్తే కానీ బుద్ధి రాదంటూ సోషల్ మీడియా లో నెటిజెన్స్ పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. మరి వేణు స్వామి అరెస్ట్ అవుతాడా లేదా అనేది చూడాలి

## దువ్వాడ ఎపిసోడ్‌లో రాజకీయ వ్యూహం



శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లాలో ప్రముఖ రాజకీయ కుటుంబాల్లో దువ్వాడ కుటుంబం ఒకటి. వాస్తవానికి దువ్వాడ శ్రీనివాస్ తండ్రివైపు నుంచి ఎవరికీ రాజకీయ నేపథ్యం లేదంటున్నారు. ఆయన తండ్రి సాధారణ రైల్వే ఉద్యోగి. ఇదే సమయంలో ఆయన అత్తింటి వారు తొలి నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఇక వాణిని వివాహం చేసుకున్నాకే దువ్వాడ రాజకీయాల్లోకి వచ్చారు. జిల్లాలో కీలక నేత అయిన దివంగత కింజరాపు ఎర్రన్నాయుడి కుటుంబానికి తొలి నుంచి ప్రత్యర్థిగా దువ్వాడ మామ సంపతిరావు రాఘవరావు రాజకీయాలు చేస్తూ వచ్చారు.ఎర్రన్నాయుడు ఎమ్మెల్యేగా పోటీ చేసిన తొలి ఎన్నిక తప్పితే ఆ తర్వాత జరిగిన మూడు ఎన్నికల్లోనూ దువ్వాడ మామ సంపతిరావు రాఘవరావే ఆయనకు ప్రత్యర్థి. ఇక దువ్వాడ వాణి సైతం 2004లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఇలా దువ్వాడ కుటుంబం నుంచి ఆయన మామ, భార్య, తప్పితే దువ్వాడ శ్రీనివాసే కింజరాపు కుటుంబానికి రాజకీయ ప్రత్యర్థులుగా పోరాడారు. ఐతే గత ఎన్నికల ముందు టెక్కలి రేసులో దువ్వాడ కుటుంబం నుంచి కాకుండా మరొకరిని పోటీకి దింపాలని వైసీపీ అధిష్టానం భావించిందట? ఇక్కడే అసలు రాజకీయం మొదలై? కుటుంబంలో చిచ్చుకు కారణమైందని చెబుతున్నారు.2019లో శ్రీకాకుళం ఎంపీగా పోటీ చేసి ఓడిన దువ్వాడ శ్రీనివాస్‌కు ఎమ్మెల్సీగా అవకాశమిచ్చారు ఆ పార్టీ అధినేత జగన్. ఇక 2019లో టెక్కలి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పేరాడ తిలక్‌ను గత ఎన్నికలకు ఎంపీగా పోటీకి నిలిపారు. దీంతో టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని నిలపాలని వైసీపీలో చర్చ జరిగిందని చెబుతున్నారు. ఆ సమయంలో దువ్వాడ ఇన్‌చార్జిగా ఉండటం వల్ల? ఆయన భార్య వాణి పోటీ చేయాలని భావించారట. ఐతే దువ్వాడ మాత్రం అప్పటికే తనకు సన్నిహితంగా ఉంటున్న మాధురిని తెరపైకి తేవాలని ప్రతిపాదించారని అంటున్నారు. దీంతో అప్పటివరకు మాధురి పట్ల కాస్త మెతక వైఖరితో వ్యవహరించిన దువ్వాడ వాణికి అనుమానం మొదలైనట్లు చెబుతున్నారు. తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్న వాణి? భర్త సహకారంతో తన పిల్లలకు ఆ వారసత్వాన్ని అప్పగించాలని భావిస్తే? హఠాత్తుగా వేరే మహిళ తమ కుటుంబంలో చొరబడి ఏకంగా రాజకీయంగా కీలకమవ్వడాన్ని వాణి తట్టుకోలేకపోయారంటున్నారు.దీంతో పార్టీ ప్రతిపాదనకు తన భర్త ఆలోచన తోడైతే? తమ కుటుంబ రాజకీయమే ప్రమాదంలో పడుతుందనే ఆందోళనతో వాణి అప్పటి సీఎం జగన్‌ను కలిసి తానే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, అవకాశం ఇవ్వాలని ప్రతిపాదించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో దువ్వాడ బదులుగా వేరొకరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఆలోచనలో ఉన్న జగన్? అప్పటికప్పుడు వాణిని ఇన్‌చార్జిగా నియమిస్తున్నట్లు ప్రకటించారంటున్నారు.అధినేత ఆశీస్సులతో ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించిన వాణి? ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధమవగా, ఎన్నికల సమయంలో దువ్వాడ వ్యూహాత్మకంగా పావులు కదిపి టికెట్ సాధించుకున్నారంటున్నారు. దీంతో ఇండిపెండెంట్‌గా పోటీకి దిగాలని వాణి సిద్ధపడగా, కుటుంబ కలహాలు బయటపడితే? ఎన్నికల్లో ప్రభావం చూపుతుందనే ఆలోచన చేసిన ఎమ్మెల్సీ దువ్వాడ తన భార్యకు ఆస్తులను రాసిచ్చి బుజ్జగించినట్లు చెబుతున్నారు. భర్త పేరిట ఉన్న ఆస్తులు, కంపెనీలు తన చేతికి రావడంతో ఎన్నికల సమయంలో శాంతించిన వాణి?. ఎన్నికల ప్రచారంలో మాధురి యాక్టివ్ అవ్వడమే కాకుండా? తానే సర్వం అన్నట్లు ఎలక్షనీరింగ్ చేయడంతో వాణి రగిలిపోయినట్లు చెబుతున్నారు. ఇక ఎన్నికల తర్వాత కూడా టెక్కలి కేంద్రంగా దువ్వాడ, ఆయన స్నేహితురాలు రాజకీయాలు చేయాలని భావించడాన్ని భరించలేకపోయిన వాణి? కుమార్తెలతో కలిసి వివాదానికి దిగినట్లు చెబుతున్నారు.ఎన్నికల ముందు ఆస్తులు రాసిచ్చినా?. రాజకీయంగా పిల్లలకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతోనే దువ్వాడ ప్రస్తుతం నివాసం ఉన్న ఇంట్లోకి వెళ్లాలని వాణితోపాటు కుమార్తెలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తాము ఆ ఇంట్లో ఉంటే మాధురి అక్కడికి రాదని? ఆ విధంగా తమ కుటుంబ రాజకీయ మనుగడకు ముప్పు లేకుండా కాపాడుకోవాలని వాణి నిర్ణయించినట్లు సమాచారం. ఇదే సమయంలో తాను భర్తను నేరుగా ఢీకొట్టి? ఇన్నాళ్లు తెరచాటుగా కొనసాగిన వ్యవహారాన్ని బయటకు లాగడం ద్వారా దువ్వాడ, ఆయన స్నేహితురాలిని రాజకీయంగా తొక్కేయడమూ వాణి ఆలోచనేనంటున్నారు. అంతిమంగా దువ్వాడ తమ దారికి వస్తే సరేసరి లేదంటే ఆయనను దోషిగా నిలిపి?. రాజకీయంగా దెబ్బతీయడమే వాణి వ్యూహమంటున్నారు. ఇందుకోసం కుటుంబంలో అందరి సహకారం తీసుకున్నట్లు చెబుతున్నారు. మొత్తానికి జడ్పీటీసీ వాణి రాజకీయ వ్యూహంతోనే మొత్తం ఎపిసోడ్‌ను నడిపిందని అంటున్నారు

==================

# విదేశాలకు వందే భారత్

చెన్నై : మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైల్వేలో భారీ మార్పులు సంభవించాయి. దాదాపు దేశంలోని ప్రధాన పట్టణాలకు మూడో లైన్ వేయడంతో పాటు గూడ్స్ అండ్ ప్యాసింజర్ లాంటి రైళ్లు ఎక్కడా ఆగకుండా పరుగులు తీస్తున్నాయి. దీంతో ప్రయాణికుల రవాణాతో పాటు వాణిజ్యం కూడా పెరుగుతోంది. రైల్వేలో ఇప్పటికే వందే భారత్ లాంటి అన్ని వసతులతో కూడిన రైళ్లు ప్రధాన పట్టణాలకు పరుగులు తీయడమే కాకుండా.. దగ్గరి, దగ్గరి ప్రాంతాలకు వందే భారత్ మెట్రో వస్తోంది. వీటిని విజయవంతం పరీక్షించిన అధికారులు ప్రధాన పట్టణాల్లో నడిపేందుకు సిద్ధం చేస్తున్నారు. అయితే వీటిని ఎగుమతి చేయాలని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ నిర్ణయించింది. సమీప భవిష్యత్తులో తన ఆదాయానికి రక్షణ కల్పించుకోవడంతో పాటు రైలు, మెట్రో విభాగం అత్యంత ముఖ్యమైన సహకారాన్ని అందజేస్తుందని అంచనా వేస్తోంది. రాబోయే కొన్నేళ్లలో వందే భారత్, వందే భారత్ మెట్రో రైళ్ల ఎగుమతి ఆర్డర్‌లను పొందాలని కంపెనీ ఆ దిశగా అడుగులు వేస్తోంది. బీఈఎంఎల్ ఛైర్మన్ శంతను రాయ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ‘మొదట స్వదేశీ వందే భారత్ రైళ్లను ప్రారంభించడమే ప్రాధాన్యత. కానీ వచ్చే ఏడాది, మేము ఎగుమతి విషయంలో ఏదైనా ఆశించాలని అనుకుంటున్నాము. బీఈఎంఎల్ ప్రస్తుతం భారతీయ రైల్వేల కోసం వందే భారత్ స్లీపర్ రైలు సెట్ మొదటి నమూనాను తయారు చేస్తోంది. ఇది రాబోయే నెలల్లో విడుదల అవుతుందని బీఈఎంఎల్ తెలిపింది. మేక్ ఇన్ ఇండియా చొరవను వేగవంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నం. ప్రస్తుతం మధ్యప్రాచ్యం, దక్షిణ అమెరికా, ఆసియా ప్రాంతంలో రైలు, మెట్రో ఎగుమతుల కోసం అవకాశాలను అన్వేషిస్తోంది’ అని రాయ్ చెప్పారు.వారి టాప్ లైన్‌లో దాదాపు




10% వరకు. వృద్ధిని క్రమబద్ధీకరించడానికి, బీఈఎంఎల్ ఈ ఆర్థిక సంవత్సరంలో తన కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించింది. మైనింగ్, నిర్మాణం, రక్షణ, రైల్వే, మెట్రో అనే మూడు కీలక విభాగాలపై దృష్టి సారించింది. కంపెనీ ఈ విభాగాల్లో 11 వ్యూహాత్మక వ్యాపార యూనిట్లను (రాఃజ) ఏర్పాటు చేసింది, ప్రతి ఒక్కటి అఖా నేతృత్వంలో ఎక్కువ నిర్ణయాధికారం, కార్యకలాపాలపై మెరుగైన నియంత్రణను కలిగి ఉంటుంది. జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో బీఈఎంఎల్ ఏకీకృత నికర నష్టం రూ. 70 కోట్లకు తగ్గింది, అయితే కంపెనీ టాప్‌లైన్‌లో 10 శాతం వృద్ధిని సాధించింది.లాభదాయకతకు సంబంధించి, గత సంవత్సరం పని తీరు గత సంవత్సరాల కంటే మెరుగ్గా ఉందని రాయ్ పేర్కొన్నారు. ‘ఈ సంవత్సరం, మేము ఎబిటెడ్ వృద్ధికి 13 శాతం వద్ద 100 బేసిస్ పాయింట్లు ఇచ్చాం. సమీప భవిష్యత్తులో 16 శాతం నుంచి 17 శాతానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం’ అని ఆయన చెప్పారు. బీఈఎంఎల్ దాని భవిష్యత్తు అవకాశాల గురించి ఆశాజనకంగా ఉంది. రైలు, మెట్రో మరియు రక్షణ రంగాల్లో తన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేస్తోంది.

# ఇజ్రాయెల్‌కు అమెరికా మరోసారి భారీ సాయం




పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్న వేళ తాజాగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్‌కు 20 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధ విక్రయాల ఒప్పందానికి అమెరికా ఆమోదం తెలిపింది. అందులో అనేక ఫైటర్ జెట్లు, 50పైగా ఎఫ్-15 ఫైటర్ జెట్స్, అధునాతన ఎయిర్-టు-ఎయిర్ క్షిపణులు, 120 ఎంఎం ట్యాంక్ మందుగుండు సామగ్రి, అధిక పేలుడు మోర్టార్లు ఉన్నాయి. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ ప్రకటన విడుదల చేసింది. అయితే, ఈ ఆయుధాలన్నీ ఎప్పుడు ఇజ్రాయెల్ కు చేరుకుంటాయనేది తెలియలేదు. వీటన్నింటినీ ఇజ్రాయెల్ కు అప్పగించడానికి కొన్నేళ్లు పట్టనున్నట్లు సమాచారం. అమెరికా ఇవ్వనున్న ఈ ఆయుధాలు ఇజ్రాయెల్ సైనిక సామర్థ్యాన్ని దీర్ఘకాలికంగా పెంచుకోవడానికి సాయపడనుంది. కాగా, ఇజ్రాయెల్ పై ప్రతీకార కాంక్షతో రగిలిపోతున్న ఇరాన్, దాడికి సిద్ధమైనట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ఆయుధ విక్రయ ఒప్పందానికి యూఎస్ ఆమోదించడం గమనార్హం.

## ఏపీ, తెలంగాణ సహా ఆ రాష్ట్రాలకు వర్ష సూచన



నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్న క్రమంలో ఈ నెలలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐఎండీ ఢిల్లీ సహా 17 రాష్ట్రాలకు వర్ష సూచనలు చేసింది. ఢిల్లీ పరసరాల్లో నిన్న జోరుగా వర్షం కురిసింది. ఇవాళ, రేపు కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆలానే రానున్న 24 గంటల్లో ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, బీహార్, జార?ండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఉత్తరాఖండ్, గుజరాజ్, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులలో మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది.

**రేపు ఈ రాష్ట్రాల్లో భారీ వర్షాలు**

ఆగస్టు 15న కర్ణాటక, కేరళ, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, జార?ండ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశా, బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, జమ్ము, హర్యానా, చత్తీస్ గఢ్, ఢిల్లీలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కేరళ, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆగస్టు 18వరకూ హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ లలో భారీ వర్షాలు ఉంటాయని ఐఎండీ అంచనా వేసింది. ఆగస్టు 16వరకూ హర్యానాలో వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## బిజినెస్

# క్లినికల్ ట్రయల్స్ లేకుండానే ఔషధాలు

న్యూఢిల్లీ : విదేశీ ఔషధ కంపెనీలకు మోడీ సర్కార్ దాసోహం వహిస్తోంది. ఎలాంటి ప్రయోగాలు లేకుండానే కేంద్రం అడ్డగోలుగా ఔషధాలకు అనుమతులు జారీ చేస్తోంది. స్థానిక క్లినికల్ ట్రయల్స్ లేకుండా అడిగిందే తడువుగా అవకాశాలు కల్పిస్తోంది. కొన్ని రకాల మందులకు దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లోనే ఇక్కడ విడుదల చేయడానికి ఫార్మా కంపెనీలకు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ) అనుమతులు ఇస్తుంది. దీన్ని భారత ఆర్థిక, వ్యాపార విశ్లేషణల సంస్థ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్ఐ) గుర్తించి తీవ్రంగా వ్యతిరేకించినట్లు ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్ ఓ కథనంలో తెలిపింది. ఇలాంటి ఔషదాలు రోగులపై చెడు ప్రభావాలను చూపడంతో పాటుగా దేశీయ ఫార్మా పరిశ్రమను దెబ్బతీయనుందని జిటిఆర్ఐ ఆందోళన వ్యక్తం చేసింది. 'భారత ప్రత్యేకమైన జన్యు వైవిధ్యాన్ని పట్టించుకోకుండా ఇచ్చిన అనుమతులు ఊహించని స్థాయిలో రోగుల భద్రత, ఆరోగ్యంపై ప్రభావం చూపనున్నాయి. దేశీయ కంపెనీలకు బహుళజాతి సంస్థల నుండి పోటీ పెరగనుంది. ఇది స్థానిక ఫార్మా కంపెనీలు, కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్స్ (క్రాస్) వృద్ధికి విఘాతం కల్పించనుంది.' అని జిటిఆర్ఐ పేర్కొంది. జిటిఆర్ఐ ప్రకారం.. విభిన్న జనాభా కలిగిన అమెరికా, యూరప్ ప్రజల జన్యు నిర్మాణంతో పోల్చితే భారతీయులు భిన్నంగా ఉంటారు. ఈ క్రమంలో కొత్త మందులు భారతీయ రోగులకు సురక్షితంగా, ప్రభావవితంగా



ఉన్నాయని నిర్ధారించడానికి స్థానిక పరిశోధనలు (క్లినికల్ ట్రయల్స్) చాలా అవసరం. అరుదైన వ్యాధులకు సంబంధించిన మందులు, జన్యు, కణ చికిత్సలు, మహమ్మారి సంబంధిత చికిత్సలు సహా ఐదు రకాల కొత్త ఔషధాలకు స్థానిక క్లినికల్ ట్రయల్స్ నుంచి డిజిసిఐ మినహాయింపు ఇచ్చింది. ఈ మందులు చాలా వేగంగా అభివృద్ధి చేయబడటంతో పాటుగా ప్రయోగంలోకి తీసుకొచ్చారు. "కొన్ని ఔషధ కంపెనీలు విదేశాల్లో ఆమోదం పొందుతాయి. కానీ పేటెంట్ రక్షణ, ఏదైనా తప్పు జరిగితే పరిహారం గురించి ఆందోళనలు నెలకొన్న ప్రాంతాల్లో ఈ ఔషధాలను అక్కడ విక్రయించకూడదని కంపెనీలు భావిస్తాయి.

## కల్లోలం నుంచి తేరుకున్న ఆదానీ



భారత షేర్ మార్కెట్ లో ఒడిదుడుకులను సృష్టించేందుకు అమెరికన్ షార్ట్ సెల్లర్ సంస్థ పన్నిన పన్నాగం వీడినట్లు కనిపిస్తోంది. అదానీ ఆఫ్‌షోర్ ఫండ్స్‌లో సెబీ చైర్ పర్సన్ మధాబీ పూరి బుచ్‌కు వాటాలు ఉన్నాయన్న సంచలన విషయాలను హిండెన్‌బర్గ్ వివరించింది. కానీ ఇటు బుచ్, అటు అదానీ ఈ నివేదికను ఖండించారు. అమెరికన్ షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్ బర్గ్ నివేదికపై భారత స్టాక్ మార్కెట్ సోమవారం (ఆగస్ట్ 12) స్వల్ప ప్రభావాన్ని చూపింది, దీని కారణంగా రోజంతా గందరగోళం నెలకొంది. బలమైన పతనంతో ప్రారంభమైన సెన్సెక్స్, నిఫ్టీలు అకస్మాత్తుగా వేగంగా పరుగులు తీయడం మొదలుపెట్టాయి. ఆ తర్వాత మార్కెట్ ముగిసే సమయానికి ఈ బూమ్ మళ్లీ పతనంగా మారింది. ఇది ఇలా ఉండగా.. భారతీయ బిలియనీర్ గౌతమ్ అదానీ కంపెనీల షేర్లు గణనీయంగా క్షీణించాయి. అయితే మంగళవారం, అదానీ గ్రూప్ లోని అన్ని కంపెనీల షేర్లు బూమ్ తో గ్రీన్ మార్క్ పై ప్రారంభమయ్యాయి. ఒకవైపు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సెన్సెక్స్ 55.42 పాయింట్లు నష్టపోయి 79,593.50 వద్ద, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 0.70 పాయింట్లు క్షీణించి 24,346.30 వద్ద ప్రారంభమయ్యాయి. మార్కెట్ ప్రారంభంతో 1711 షేర్లు లాభపడగా, 693 షేర్లు క్షీణించాయి. శనివారం (ఆగస్ట్ 10) హిండెన్ బర్గ్ రీసెర్చ్ ఒక కొత్త నివేదికను విడుదల చేసింది, ఇది మార్కెట్ రెగ్యులేటర్ సెబీ చీఫ్ మాధాబీ పూరి బుచ్ గురించి. ఈ సారి కూడా అమెరికన్ షార్ట్ సెల్లర్ ఈ నివేదికలో గౌతమ్ అదానీ గురించి ప్రస్తావించింది. దీని ప్రభావం సోమవారం అదానీ స్టాక్స్ పై విపరీతంగా కనిపించడంతో ప్రారంభ ట్రేడింగ్ లో అన్ని స్టాక్స్ రెడ్ (నష్టాల్లో) మార్క్ పై ట్రేడయ్యాయి. అయితే మార్కెట్ ముగిసే సమయానికి వాటిలో కొన్ని రివర్స్ గా మారి గ్రీన్ (లాభాల్లోకి) జోన్ లోకి ప్రవేశించగా, మంగళవారం గౌతమ్ అదానీ నేతృత్వంలోని స్టాక్ మార్కెట్ లో లిస్టయిన అన్ని కంపెనీల షేర్లు జోరును చూస్తున్నాయి.

## బీవోబీ మాన్‌సూన్ డిపాజిట్ స్కీం

**న్యూఢిల్లీ :** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) డిపాజిట్‌దారులకు ప్రత్యేక స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. మాన్‌సూన్ ధమాఖా పేరుతో ప్రవేశపెట్టిన ఈ స్కీం కింద అత్యధిక వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. 399 రోజుల కాలపరిమితితో డిపాజిట్ చేసినవారికి 7.25 శాతం వడ్డీను చెల్లించనున్నది. అలాగే 333 రోజుల కాలపరిమితి కలిగిన మరో డిపాజిట్ స్కీంపై కూడా 7.15 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. దీంతోపాటు ఈ నెల 13 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల డిపాజిట్లపై వడ్డీరేట్లలో పలు మార్పులు చేసింది. ఏడు రోజుల నుంచి 10 ఏండ్లలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేటు 4.25 శాతం నుంచి 7.25 శాతం మధ్యలో చెల్లిస్తున్నది. సీనియర్ సిటిజన్లకు మరో అర శాతం అధనంగా 4.75 శాతం మొదలుకొని 7.75 శాతం గరిష్ఠ స్థాయిలో ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. రూ.3 కోట్ల లోపు డిపాజిట్లకు మాత్రమే ఈ ఆఫర్ వర్తించనున్నదని పేర్కొంది. అలాగే ఇప్పటికే ఫెడరల్ బ్యాంక్, పీఎన్‌బీ, కర్ణాటక బ్యాంక్, యూబీఐలు తమ వడ్డీరేట్లలో మార్పులు చేశాయి కూడా.

## జీతం తీసుకోకుండానే పని చేస్తున్న అంబానీ




రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ ఆసియాలోనే అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త, ప్రపంచ బిలియనీర్ల జాబితాలో 11వ స్థానంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ వార్షిక నివేదికలో కోవిడ్-19 మహమ్మారి ప్రారంభమైనప్పటి నుండి ముఖేష్ అంబానీ ఎటువంటి జీతం తీసుకోలేదని వెల్లడించింది. 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి అతని జీతం జీరో. జీతం తీసుకోనప్పటికీ, అంబానీ తన వాటాలను కూడా విక్రయించడు. అందుకే అతను తన ఖర్చులను ఎలా నిర్వహిస్తాడో తెలుసుకుందాం. ముఖేష్ అంబానీ ప్రధాన ఆదాయ వనరు డివిడెండ్. డివిడెండ్ అనేది దాని వాటాదారులకు పంపిణీ చేయబడిన కంపెనీ లాభంలో ఒక భాగం. ఉదాహరణకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.1,000 కోట్ల లాభాన్ని ఆర్జిస్తే, అది కంపెనీలో రూ.500 కోట్లను తిరిగి పెట్టుబడి పెట్టవచ్చు. అలాగే మిగిలిన రూ.500 కోట్లను తన వాటాదారులకు పంపిణీ చేయవచ్చు. ముఖ్యమైన వాటాదారుగా, అంబానీ ఈ డివిడెండ్లలో గణనీయమైన భాగాన్ని అందుకుంటారు. రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో అంబానీ, అతని కుటుంబానికి 50.39% వాటా ఉంది. ప్రత్యేకించి ముఖేష్ అంబానీ 0.12% షేర్లను కలిగి ఉన్నారు. ఇది 80 లక్షల షేర్లకు సమానం. అతని తల్లి కోకిలాబెన్ అంబానీ, భార్య నీతా అంబానీ, పిల్లలు ఆకాష్, ఇషా, అనంత్ అంబానీలతో సహా అతని కుటుంబం కూడా గణనీయమైన వాటాలను కలిగి ఉంది. రిలయన్స్ సాధారణంగా ప్రతి షేరుకు రూ.6.30 నుండి రూ.10 వరకు డివిడెండ్‌లను సంవత్సరానికి పంపిణీ చేస్తుంది. అందువల్ల, డివిడెండ్‌ల ద్వారానే అంబానీ సంపాదన గణనీయంగా ఉంటుందని సాంప్రదాయిక అంచనా కూడా సూచిస్తుంది. డివిడెండ్లతో పాటు, అంబానీ ఇతర వెంచర్ల నుండి సంపాదిస్తారు.

## ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసేవారికి షాక్


ఫిక్స్ డిపాజిట్ అనేది స్థిరమైన వడ్డీతో కచ్చితంగా రాబడిని అందించే ఓ అద్భుత పెట్టుబడి పథకం. చాలా మంది పెట్టుబడిదారులు దీనిపైనే మొగ్గుచూపుతూ ఉంటారు. గత రెండేళ్లలో ఎఫ్‌డీ వల్ల లాభాలను పొందిన వారు చాలా మంది ఉన్నారు. ఈ రెండేళ్లలో ఎక్కువ కాలం పాటు వడ్డీ రేట్లు తగ్గలేదు. దీంతో మంచి లాభాలనే పొందారు. అయితే ఎప్పుడూ ఇలానే ఉండదని కూడా వారికి తెలుసు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును సాధారణంగానే ఉంచడంతో వడ్డీ రేట్లు కూడా ఎక్కువగానే కొనసాగాయి. అయితే రాబోయే రోజుల్లో అలాంటి పరిస్థితి ఉండదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. వడ్డీ రేట్లు ఇకపై తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇలాంటి సమయంలో ఎఫ్‌డీ పెట్టుబడిదారులు చేయాల్సిన పనుల గురించి ఆర్థిక నిపుణులు కొన్ని విషయాలను చెప్పారు. జపాన్, యుఎస్ లల్లో ఇప్పటికే వడ్డీ రేట్లు తగ్గించే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. దీంతో ఆర్బీఐ కూడా వడ్డీ రేటును తగ్గించేందుకు చూస్తోంది. యుఎస్ ఫెడ్ షెడ్యూల్డ్ మీటింగ్ తర్వాత ఎఫ్‌డీ వడ్డీ రేటు తగ్గింపు ఉండనుంది. అంటే ఈ ఏడాది సెప్టెంబర్ నుంచే వడ్డీ రేట్లు తగ్గొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పారా లింపిక్స్‌కు ముందు భారత్‌కు షాక్



పారిస్‌లో జరుగుతున్న ఒలింపిక్స్ గేమ్స్ ముగిశాయి. ఇప్పుడు పారాలింపిక్ వంతు వచ్చింది. అయితే ఈ గేమ్స్‌కు ముందు భారత్‌కు భారీ షాక్ తగిలింది. డోపింగ్ రూల్స్ ఉల్లంఘించినందుకు స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ అయిన ప్రమోద్ భగత్ పై 18 నెలల పాటు నిషేధం విధించారు. బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ అయిన బీడబ్ల్యూఎఫ్ ప్రకటన ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. సస్పెన్షన్ వల్ల భగత్ ఈసారి పారిస్ లో జరిగే పారాలింపిక్స్ గేమ్‌లో పాల్గొనలేడు. 2020లో టోక్యోలో జరిగిన పారాలింపిక్స్ గేమ్ లో పురుషుల సింగిల్స్ %బూ%3 క్లాస్ ఫైనల్‌లో బ్రిటన్‌కు చెందిన డేనియల్ బెతెల్‌ను ఓడించాడు. దీంతో అతనికి బంగారు పతకం దక్కింది. ప్రమోద్ భగత్ గత 12 నెలలుగా తన ఆచూకీ గురించి మూడు సందర్భాలలో చెప్పలేదు. దీంతో ఆ టైంలోనే ఆయన డోపింగ్ కు పాల్పడినట్లు ఆరోపణ ఎదురైంది. దీంతో ప్రమోద్ భగత్ ను 18 నెలలు సస్పెండ్ చేస్తున్నట్లు బీడబ్ల్యూఎఫ్ ప్రకటించింది. అలాగే పారిస్ పారాలింపిక్స్‌లో అతను ఆడటం లేదని బ్యాండ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ స్పష్టం చేసింది. మార్చి 1వ తేది కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ డోపింగ్ నిరోధక విభాగం భగత్ ను దోషిగా తేల్చింది. ఏడాదిలో ఆయన మూడు సార్లు ఎక్కడ ఉన్నాడనే విషయాన్ని చెప్పలేదు. దీంతో 36 ఏళ్ల భగత్ డోపింగ్ కు పాల్పడినట్లు తేలింది. డోపింగ్ నిరోధక విభాగానికి అప్పీల్ చేసినప్పటికీ ఫలితం లేదు. గతనెలలోనే ఆ అప్పీల్‌కు తిరస్కరణ ఎదురైంది. ప్రమోద్ భగత్ సస్పెన్షన్ సెప్టెంబర్ 1, 2025 వరకు అమలులో ఉండటంతో ఆయన పారిస్ పారాలింపిక్ క్రీడల్లో ఆడరు.

## వినేశ్ పిటిషన్‌పై తీర్పు 16కి వాయిదా



పారిస్ : భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ పిటిషనుపై కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (సీఏఎస్) సింగిల్ జడ్జి బెంచ్ తన తీర్పును ముచ్చటగా మూడోసారి వాయిదా వేశారు. పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 50 కేజీల విభాగంలో ఫైనల్స్‌కు చేరి కనీసం సిల్వర్ మెడల్ ఖాయం చేసుకున్నప్పటికీ.. 100 గ్రాముల అధిక బరువు కారణంగా రజతం పతకం లాగసుకోవడాన్ని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ఆర్టికల్ 18 ప్రకారం వినేశ్ ఫోగట్ న్యాయస్థానంలో సవాల్ చేసింది. పారిస్ ఒలింపిక్స్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీఏఎస్ ప్రత్యేక బెంచ్ వినేశ్ ఫోగట్ సహా యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, ఐఓఏలను వాదనలను వినేసింది. ఆగస్టు 11న తీర్పు రావాల్సి ఉండగా.. తొలుత 13కు వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా మరోసారి వాయిదా పడింది. ఆగస్టు 16న సీఏఎస్ తన తుది తీర్పు ఇవ్వనుంది. పారిస్ ఒలింపిక్స్ 2024లో వినేష్ ఫొగట్.. తొలి రౌండ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్, వరల్డ్ నెంబర్ వన్ యుయ్ సుసాకి(జపాన్)ని మట్టికరిపించింది. రెండో రౌండ్‌లో ఉక్రెయిన్ ప్లేయర్ ఒక్సానా లివాచ్‌ను ఓడించింది. సెమీ ఫైనల్లో క్యూబా రెజ్లర్ యుస్నీలీస్ గుజ్మాన్ ఓడించి ఫైనల్ చేరింది. అనూహ్యంగా ఫైనల్‌కు ముందు 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఆమెపై ఒలంపిక్ యాజమాన్యం అనర్హత వేటు వేసింది.

## నాకు డబ్బులు ఇచ్చినట్టు ఎట్ల ప్రకటిస్తరు



పారిస్ ఒలింపిక్స్ సన్నాహకాల కోసం కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి తనకు వ్యక్తిగతంగా ఎలాంటి ఆర్థిక సహాయం లభించలేదని ఇండియా డబుల్స్ వెటరన్ షట్లర్ అశ్విని పొన్నప్ప చెప్పింది. ఒలింపిక్స్ ముంగిట పర్సనల్ కోచ్ కావాలన్న తన అభ్యర్థనను కూడా తిరస్కరించారని తెలిపింది. తనకు ఆర్థిక సాయం చేయకుండానే చేసినట్టు దేశ ప్రజలకు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసింది. పారిస్ గేమ్స్‌లో పోటీపడ్డ అథ్లెట్లకు అందించిన ఆర్థిక సాయం గురించిన వివరాలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) ఇటీవల వెల్లడించింది. టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్) కింద అశ్వినికి రూ. 4.5 లక్షలు, ట్రైనింగ్ అండ్ కాంపిటీషన్ (ఏటీటీసీ) కోసం వార్షిక క్యాలెండర్ కింద రూ. 1.48 కోట్లు వెచ్చించినట్టు తెలిపింది. దీనిపై అశ్విని ఆభ్యంతరం వ్యక్తం చేసింది. 'సాయ్ వివరాలు చూసి నేను షాక్ అయ్యాను. నాకు డబ్బు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ ఇచ్చినట్టు దేశానికి చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. సాయ్ నుంచి నేను సాయం తీసుకోలేదు. నేషనల్ క్యాంప్ గురించి మాట్లాడితే ఆ రూ.1.5 కోట్లు క్యాంప్‌లోని అందరిపై ఖర్చు చేశారు. నాకంటూ నిర్దేశిత కోచ్‌ను ఏర్పాటు చేయలేదు. నా పర్సనల్ ట్రైనర్‌కు నేనే జీతం ఇస్తున్నా. 2023 నవంబర్ వరకూ సొంత ఖర్చుతోనే ట్రెయినింగ్ తీసుకున్నా. ఒలింపిక్స్‌కు క్వాలిఫై అయ్యాకే నన్ను, తనీషాను టాప్స్‌లో చేర్చారు. గతంలో క్రీడా శాఖ నన్ను చాలా సపోర్ట్ చేసింది. చాన్నాళ్లుగా ఇండియా టీమ్‌లో ఉంటున్నాను కాబట్టి నేను అందుకున్న సాయానికి థ్యాంక్స్. గతేడాది మాత్రం నాకు ఎలాంటి ఆర్థిక సాయం అందలేదు. దానికి ఓకే. కానీ, నాకు రూ. 1.5 కోట్లు ఇచ్చారనడం సరికాదు' అని అశ్విని చెప్పుకొచ్చింది. ఇక తనకు కోచ్ లేకపోయినా పారిస్ ఒలింపిక్స్‌లో వైఫల్యానికి పూర్తి బాధ్యత తనదేనని స్పష్టం చేసింది.

## స్పోర్ట్స్

## బ్రిటీష్ సింగర్‌తో పాండ్య డేటింగ్



భారత స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా, సెర్బియా నటి నటాషా స్టాంకోవిక్ గత నెలలో వారి వివాహ బంధానికి వీడ్కోలు పలికారు. వీరి విడాకుల వార్త తెలిసిన ఎంతోమంది అభిమానులు షాక్ కి గురయ్యారు. అప్పటినుంచి వీరికి సంబంధించిన ఏదో ఒక వార్త నెట్టింట్లో వైరల్ అవుతూనే ఉంది. తాజాగా హార్దిక్ పాండ్యా మరో అమ్మాయితో డేటింగ్ లో ఉన్నట్లు అనేక రకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆమె బ్రిటీష్ సింగర్, టీవీ నటి జాస్మిన్ వాలియా. వీరిద్దరూ కలిసి వెకేషన్ కి వెళ్ళినట్లు ప్రస్తుతం ఓ వార్త వైరల్ అవుతుంది. కొన్ని గంటల క్రితం హార్దిక్ పాండ్యా తన ఇన్ స్టాగ్రామ్ లో ఓ వీడియోను పోస్ట్ చేశాడు. గ్రీస్ లోని ఓ హొటల్ స్విమ్మింగ్ పూల్ వద్ద నడుస్తూ తీసుకున్న వీడియో అది. దీనికి నాలుగు రోజుల ముందు జాస్మిన్ కూడా ఇదే లొకేషన్ లో ఫోటోలు దిగి తన ఇన్ స్టాలో షేర్ చేసుకుంది. దీంతో వీరిద్దరూ కలిసి వెకేషన్ కు వెళ్ళినట్లు అనేక రకాల వార్తలు మొదలయ్యాయి. అంతేకాకుండా.... ఈ పోస్టులను ఒకరికొకరు లైక్ చేసుకోవడం కూడా ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చింది. గతంలోనూ జాస్మిన్ పెట్టిన పలు పోస్టులకు పాండ్యా కామెంట్స్ చేశాడు. ఈ సమయంలోనే వీరిద్దరూ డేటింగ్ లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం వీరి పోస్టులు వైరల్ గా మారాయి. ఇంగ్లాండ్ లోని ఎసేక్స్ ప్రాంతానికి చెందిన జాస్మిన్ తొలుత టీవీ సీరియల్లలో నటించింది. అంతేకాకుండా పలు రియాల్టీ షోలలో పాల్గొని అభిమానులకు దగ్గర అయింది. 2019లో సొంతంగా యూట్యూబ్ ఛానల్ ప్రారంభించి పలు ఆల్బమ్స్‌లను క్రియేట్ చేసింది. ఆమె పాడిన "బామ్ డిగీ" పాటను ఓ బాలీవుడ్ సినిమాలో రీమేక్ చేశారు. బాలీవుడ్ కు చెందిన జాస్మిన్ ఓ మ్యూజిక్ వీడియో చేసింది. ఇన్ స్టాలో ఆమెకు 6.4 లక్షల మంది ఫాలోవర్లు సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా....ప్రస్తుతం జాస్మిన్, హార్దిక్ పాండ్యాకు సంబంధించిన ఈ వార్త సోషల్ మీడియా మాధ్యమాల్లో హల్చల్ గా మారాయి.

Printed, Published and Owned by B.ANILKUMAR, H. No. 2-6 Tharigoppula, Jangoan Dist. - 506224, Telamgana State published at DAIWIK PUBLICATION pvt Ltd. printed at SNEHITHA PRINTERS H.NO. 2-6, Tharigoppula, Jagoan Dist- 506224 Telangana State Editor: B.ANILKUMAR, RNI No.: TELTEL/ 2021/81079, Cell:7702866885 Email: vijethatelugudaily@gmail.com